క్లుప్తంగా

మహిళల భద్రత కోసమే షీ టీం



అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: మహిళల భద్రత కోసం షీ టీం బృందాలు పనిచేస్తున్నాయని జిల్లా షీ టీం సభ్యులు స్నేహలత అన్నారు. మంగళవారం సెక్టార్–3సింగరేణి పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. వేధింపులకు గురిచేస్తే వెంటనే 63039 23700 నంబర్‌కు, మహిళలు, చిన్నారులు బెదిరింపులకు గురైతే 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. షీ టీం సభ్యులు మౌనిక, సురేశ్ పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సుల్తానాబాద్: హైదరాబాద్ కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని అధ్యక్షుడు మేకల తిరుపతిరెడ్డి కోరారు. ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ప్రిన్సిపాల్ గిరిజ

సుల్తానాబాద్‌రూరల్: మండలస్థాయి అండర్–17 వాలీబాల్ పోటీల్లో గర్రెపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చగా మంగళవారం ప్రిన్సిపాల్ గిరిజ అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ మంజుల, సృజన, స్వప్న, అంజలి ఉన్నారు.

ఆర్చరీ క్రీడాకారిణికి అభినందనల వెల్లువ

ఎలిగేడు: ప్రపంచ జూనియర్ ఆర్చరీ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన తానిపర్తి చికితకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. హైకోర్టు న్యాయవాది బుర్ర వీరస్వామిగౌడ్, ఎలిగేడు ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి సతీశ్‌బాబు తదితరులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.


ముగిసిన క్రీడాపోటీలు



బహుమతి ప్రదానం చేస్తున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అప్పన్నపేట జెడ్పీ హైస్కూల్‌లో రెండురోజుల పాటు సాగిన మండలస్థాయి క్రీడాపోటీలు మంగళవారం ముగిశాయి. అండర్–14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో సురేందర్‌కుమార్ తెలిపారు. బాలికల విభాగంలో రాఘవాపూర్, నిట్టూరు జట్లు ప్రథమస్థానంలో నిలవగా, అప్పన్నపేట జట్టు ద్వితీయస్థానం సాధించింది. హెచ్ఎం పురుషోత్తం తో పాటు పలువురు ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



విద్యార్థులకు వస్తువులు అందిస్తున్న ఎంఈవో

ధర్మారం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.60వేల విలువైన వస్తువులను దాతలు అందించడం అభినందనీయమని ఎంఈవో ప్రభాకర్ అన్నారు. దాతలు మోర శ్రీనివాస్, ప్రేమేందర్, అనిత, తాటిపల్లి రాజేంద్రప్రసాద్, గుర్రం రమేశ్, ఎనగందుల శ్రీనివాస్ మండలంలోని రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం అందించిన స్పోర్ట్స్ డ్రెస్సులు, షూలు, డైరీలు, టై బెల్టులను అందజేశారు.

కొనసాగుతున్న ఎస్‌జీఎఫ్ క్రీడలు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో ఎస్‌జీఎఫ్ క్రీడలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మంగళవారం కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈనెల 28న బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ ప్రణయ్ తెలిపారు. ప్రతిభచాటిన క్రీడాకారులను మండల జట్టుకు ఎంపిక చేసి జోనల్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

గణపయ్యా.. కొలువుదీరయ్యా

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్: జిల్లాలో గణపతి నవరాత్రోత్సవాలు ఘనంగా జరుపుకునేందుకు నిర్వాహకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బుధవారం నుంచి మొదలయ్యే వేడుకల కోసం మండపాలను సుందరంగా తీర్చిదిద్దే పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే చాలా వరకు గణేశుడి విగ్రహాలు మండపాలకు తరలిరాగా, ఇంకొందరు బుధవారం ఉదయం తీసుకురానున్నారు. కాగా ప్రధాన రోడ్లపై ఏర్పాటు చేసే మండపాల నిర్వాహకులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులు సూచిస్తున్నారు.



పెద్దపల్లి కమాన్ వద్ద మండపాన్ని ముస్తాబు చేస్తున్న నిర్వాహకులు

- నేటి నుంచి వినాయక నవరాత్రోత్సవాలు
- ముస్తాబైన మండపాలు
- పోలీసు, మున్సిపల్, విద్యుత్ అధికారుల సమన్వయంతో పర్యవేక్షణ

గుంతల పూడ్చివేత

గణపతి నవరాత్రోత్సవాల కోసం విగ్రహాలను మండపాలకు తరలించడం, తొమ్మిదిరోజుల పూజల అనంతరం నిమజ్జనోత్సవానికి తీసుకెళ్లేటప్పుడు పట్టణాలు, పల్లెల్లో గుంతల రోడ్లతో ఇబ్బందులు తలెత్తకుండా అధికారయంత్రాంగం పూడ్చివేత పనులు చేపట్టింది. కాగా మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్‌లైన్‌లో పోలీసుశాఖ వారికి దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకోసం పోలీసు, విద్యుత్ శాఖలు ప్రత్యేక యాప్‌లను అందుబాటులోకి తెచ్చాయి. ఆ వివరాల ఆధారంగా విద్యుత్ అధికారులు మండపాల వద్దకు వెళ్లి గణపతి విగ్రహం ఎత్తు తదితర వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. తర్వాత ఉచితంగా విద్యుత్ కనెక్షన్ ఇస్తారు.



సుల్తానాబాద్: మార్కెట్‌లో పూజాసామగ్రి అమ్మకాలు

ప్రధాన కూడళ్లలో సందడి

జిల్లాలోని పెద్దపల్లి, గోదావరిఖని, ఎన్టీపీసీ, సుల్తానాబాద్, మంథనిలాంటి పట్టణాల్లో ప్రధాన కూడళ్ల వద్ద వినాయకచవితి సందడి నెలకొంది. పల్లెల నుంచి సైతం ప్రజలు తరలివచ్చి గణపయ్య విగ్రహాలను, పండగ సామగ్రిని కొనుగోలు చేస్తుండడంతో పట్టణాల్లో కోలాహల వాతావరణం నెలకొంది.

మండపాల వద్ద పారిశుధ్య పనులు

సుల్తానాబాద్: పట్టణంలోని పలు కాలనీల్లో మంగళవారం మండలపాల వద్ద మున్సిపల్ సిబ్బందిచే పారిశుధ్య పనులు చేయించినట్లు కమిషనర్ రమేశ్ తెలిపారు. సెక్షన్ ఇన్‌చార్జ్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేస్తున్నాం



వినాయక విగ్రహాల తరలింపులో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్లపై గుంతలను పూడ్చివేయిస్తున్నం. నిర్వాహకులు మండపాల వద్ద పరిశుభ్రత పాటించాలి. అన్నదానాలు చేసే విషయాన్ని తమకు చెబితే భోజనాలయ్యాక చెత్తను పారిశుధ్య సిబ్బంది తీసుకెళ్తారు. నిర్వాహకులు సహకరించాలి.

– వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్

అనుమతి తప్పనిసరి



గణపతి నవరాత్రోత్సవాలను నిర్వహించే నిర్వాహకులు ఆన్‌లైన్‌లో పోలీసు శాఖ అనుమతి పొందాలి. మండపాల వద్ద వీలైనంత మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా సహకరించాలి. నిమజ్జన సమయంలోనూ పోలీసు అధికారుల సూచనలు పాటించాలి.

– కరుణాకర్, డీసీపీ, పెద్దపల్లి

విద్యుత్ ఉచితం



గణపతి మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తాం. నిర్వాహకులు విద్యుత్ సంబంధ ప్రమాదాలకు ఆస్కారమివ్వకుండా నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడాలి. తమ సిబ్బందికి అవసరమైన సమాచారం అందించి వారు చెప్పే సూచనలు పాటించాలి. బుధవారం నుంచి ఆన్‌లైన్ పోర్టల్ లో మండప వివరాలు సేకరించే కార్యక్రమాన్ని చేపడతాం.

– గంగాధర్, ఎస్ఈ, పెద్దపల్లి



పెద్దపల్లిరూరల్: పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టారు. కానీ ఇప్పటికీ సైడ్‌బర్మ్ పోయడం లేదు. పట్టణంలో సాగుతున్న రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా డ్రైనేజీలపై ఉన్న సిమెంట్ బిల్లలతో డ్రైనేజీ సిల్ట్‌ను తెచ్చి సైడ్‌బర్మ్‌గా పోయడమేంటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతున్న డ్రైనేజీ పూడికమట్టిని సిమెంట్ బిల్లలను ఇళ్ల మధ్య పోసి ఇబ్బందులకు గురి చేయొద్దని కోరుతున్నారు. దుర్గంధం వెదజల్లే మట్టిని వెంటనే తరలించి సైడ్‌బర్మ్‌గా మొరం పోయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ఆర్జీ–1 ఇన్‌చార్జి జీఎం చిలక శ్రీనివాస్

గోదావరిఖని: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్జీ–1 ఏరియాలో మంగళవారం ఇన్‌చార్జి జీఎం చిలక శ్రీనివాస్ మట్టివినాయకులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి ఏటా ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థ అధికారులు ఆంజనేయప్రసాద్, రవీందర్‌రెడ్డి, రమేశ్, వేణు, శ్రావణ్‌కుమార్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. మట్టి వినాయకులను పూజించాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య కోరారు. మంగళవారం జీఎం కార్యాలయం ఆవరణలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఎస్ఓటూ జీఎం రాముడు, పర్సనల్ డీజీఎం అరవిందరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సెక్టార్–2 సింగరేణి పాఠశాలలో మట్టివినాయకులను పంపిణీ చేశారు.



మట్టి వినాయకులు అందజేస్తున్న ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్

సామాజిక సేవలో ముందుండాలి

సుల్తానాబాద్: ట్రస్టు ద్వారా సామాజిక సేవలో ముందుండేలా నిర్వాహకులు చొరవ తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మాజీ సర్పంచ్ పడాల అజయ్‌గౌడ్ తండ్రి పడాల రామస్వామి జ్ఞాపకార్థం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ట్రస్ట్‌ను మంగళవారం ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం తమ వంతు సహాయం ట్రస్టు ద్వారా అందుతుందని పేర్కొన్నారు. ట్రస్ట్ కార్యదర్శి పడాల శ్రీజగౌడ్, మాజీ సర్పంచ్‌లు వీరగోని సుజాత, సత్యనారాయణరావు, విండో మాజీ చైర్మన్లు కల్లేపల్లి జానీ, వీరగోని రమేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



ట్రస్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పరామర్శ

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య తదితరులు ఉన్నారు.

హామీలను పక్కదారి పట్టించేందుకే ఓటు చోరీ టాపిక్



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పెద్దపల్లిరూరల్: దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ఇందిరా కుటుంబీకులే అసలైన ఓటు దొంగలని బీజేపీ నాయకులు ఠాకూర్‌రాంసింగ్, అశోక్‌రావు అన్నారు. కేంద్రమంత్రి సంజయ్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై నిరసన నిర్వహించి అధికారులకు వినతిపత్రం ఇచ్చేందుకు బయల్దేరుతున్న నాయకులను మంగళవారం పోలీసులు మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నివాసంలో గృహనిర్బంధం చేశారు. జంగ చక్రధర్‌రెడ్డి, పల్లె సదానందం, శ్రీనివాసరావు, ఓదెలు తదితరులున్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి

కోల్‌సిటీ/పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్/యైటింక్లయిన్‌కాలనీ/జ్యోతినగర్/ఓదెల/కమాన్‌పూర్/సుల్తానాబాద్‌రూరల్: పర్యావరణ హిత మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్ఠించాలని రామగుండం నగపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ సూచించారు. మంగళవారం కార్యాలయంలో మట్టి గణేశ్ విగ్రహాలను పంపిణీ చేశారు. సుల్తానాబాద్ బల్దియా కార్యాలయములో కమిషనర్ రమేశ్ మట్టి గణపతులను పంపిణీ చేశారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా సభ్యులు చెప్యాల శ్రీకాంత్‌రావు, సుదాటి కరుణాకర్‌రావు మంగళవారం తహసీల్దార్ జగదీశ్వర్‌రావుకు మట్టి విగ్రహాలను అందించారు. యైటింక్లయిన్‌కాలనీ తెలంగాణ చౌరస్తాలో బీజేపీ, శ్రీసత్యసాయిబాబా ఆలయ ఆవరణలో సదాశయ ఫౌండేషన్, ఎన్టీపీసీ కృష్ణానగర్‌కాలనీలో భగవతీ యూత్ అసోసియేషన్, ఓదెల గ్రామంలో సదాశయఫౌండేషన్, పెద్దపల్లిలో లయన్స్‌క్లబ్, గాయత్రీ విద్యానికేతన్, గాయత్రీ కాలేజీ, కమాన్‌పూర్ లయిన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ సతీశ్ మట్టి విగ్రహాలను సమకూర్చగా హెచ్ఎం చేతుల మీదుగా అందించారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కమిషనర్ అరుణశ్రీ

యూరియా తిప్పలు



ఓదెల: ఎరువుల కేంద్రం వద్ద రైతులు

ఓదెల/ధర్మారం: మండలంలో పొత్కపల్లి సొసైటీ, డీసీఎమ్మెస్‌లో మంగళవారం యూరియా కోసం రైతులు బారులుతీరారు. ఉదయం నుంచి పడిగాపులుగాచారు. సొసైటీలో, షాపులలో యూరియా లేదని చెప్పడంతో సాయంత్రం వరకు వేచి చూసి వెనుతిరిగారు. అలాగే యూరియా కొరతపై ధర్మారం మండల కేంద్రంలోని రాష్ట్ర రహదారిపై బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ రాస్తారోకోను విరమింపజేశారు.

సంక్షిప్త వార్తలు

పంటల నమోదు ప్రక్రియ ప్రారంభం

పాలకుర్తి: మండలంలో వానాకాలం సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటల వివరాల నమోదు ప్రక్రియను మంగళవారం ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి ప్రమోద్‌కుమార్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ: వినాయకచవితి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని యైటింక్లయిన్‌కాలనీ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు జగన్నాథచార్యులు, అధ్యక్షుడు రాజిరెడ్డి పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

అమృత్ పనుల్లో అలసత్వంపై ఫిర్యాదు

మంథని: మంథని మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పనుల్లో కనీస ప్రమాణాలు పాటించడం లేదని బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, పీహెచ్‌ఎంఈడీ ఈఈకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

కాల్వశ్రీరాంపూర్: ప్రతీ కుటుంబం ఇంటిపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో పూర్ణచందర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంతోపాటు పందిల్ల గ్రామంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

జూలపల్లి: వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలోని వడ్కాపూర్‌లో గ్రామ పంచాయతీ సిబ్బందికి బీజేపీ యువ నాయకుడు ఎర్రోల్ల శ్రీకాంత్ నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సిబ్బంది అప్సర్, లచ్చయ్య, తిరుపతి, శంకర్, బెనర్జీ, మహంకాళి లచ్చయ్య, లక్ష్మిరాజం ఉన్నారు.

ఎయిడ్స్ సొసైటీ ఆధ్వర్యంలో 5కే రన్

పెద్దపల్లిరూరల్: యూత్ ఫెస్ట్‌లో భాగంగా ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో 5కే రన్ నిర్వహించారు.

అక్షరాస్యతతోనే అభివృద్ధి

కాల్వశ్రీరాంపూర్: అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని తహసీల్దార్ జగదీశ్వర్ అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ పాఠశాలలో ఉల్లాస్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఎంఈవో మహేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరికి చదువు చెప్పడమే లక్ష్యం

సుల్తానాబాద్‌రూరల్: ప్రతీ ఒక్కరికి చదువు చెప్పడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంఈవో రాజయ్య అన్నారు. మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహించిన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

కమాన్‌పూర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలని పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు. పేంచికల్‌పేటలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.

గణేశ్ ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలి

ఎలిగేడు: గణేశ్ ఉత్సవాల్లో భాగంగా తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎస్సై సత్యనారాయణ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



మంథనిరూరల్: మండలంలోని భట్టుపల్లి గ్రామ శివారులో గద్దె లింగయ్యకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. గ్రామశివారులోని ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఎద్దు మేత మేస్తుండగా షాక్‌తో మృతిచెందినట్లు బాధితుడు తెలిపాడు. వ్యవసాయ చేసుకుని జీవించే తనకు ఎద్దే ఆధారమని, దీని విలువ రూ.80వేల వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

సమస్యలు పరిష్కరించాలి



పెద్దపల్లిరూరల్: విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్నారని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. అజయ్, అరవింద్, విగ్నేశ్, అభి, దేవ, పవన్ తదితరులున్నారు.

పర్యావరణ హితం అందరి బాధ్యత

రామగిరి: పర్యావరణహితం అందరి బాధ్యత అని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆర్జీ–3 జీఎం కార్యాలయ ఆవరణలో కార్యాలయ సిబ్బందికి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.వెంకటరమణ, అధికారులు వైవీ శేఖర్‌బాబు, కె.యాదయ్య, ఎం.రాంమోహన్, బండి సత్యనారాయణ, కె.జనార్దన్, కిషన్, బి.సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.నాగేశ్వరరావు

ఉద్యోగుల సమస్యలపై వెంటనే స్పందించాలి

గోదావరిఖని: ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పర్సనల్ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. గైర్హాజర్ ఉద్యోగులు, సీఎంపీఎఫ్ నామినేషన్ల పెండింగ్, కారుణ్య నియామకాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. అధికారులు ఎస్.వేణు, శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, ఫిరోజ్‌ఖాన్, రవీందర్, గణేశ్, నాగరాజు, శ్రీనివాస్, సాయినిహాల్ తదితరులు పాల్గొన్నారు.

క్వార్టర్ల కేటాయింపు

గోదావరిఖని: ఆర్జీ–2 పరిధిలోని సింగరేణి క్వార్టర్లకు మంగళవారం సీఈఆర్ క్లబ్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. 965 క్వార్టర్లకు గాను 76 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 32 మంది హాజరుకాగా 16 మందికి క్వార్టర్లు కేటాయించారు.

నియామకం



సతీశ్

గోదావరిఖని: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కేంద్ర కోశాధికారిగా ఆర్జీ–1 ఏరియాకు చెందిన చెల్పూరి సతీశ్‌ను నియమించారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. తన నియమకానికి సహకరించిన యూనియన్ గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ తదితరులకు సతీశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు కేంద్ర కోశాధికారిగా ఎల్.వెంకటేశ్ కొనసాగగా, పదవి నుంచి తొలగించినట్లు యూనియన్ కేంద్ర నాయకత్వం ప్రకటించింది.

ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో సమావేశం

రామగిరి: ఆర్జీ–3 ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ ప్రతినిధులతో మంగళవారం ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావుతో ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, ఇతర సభ్యులు పలు అంశాలపై చర్చించారు. స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, సాయికృష్ణ, బెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కారుణ్య నియామకాల రద్దుకు కుట్ర'

రామగిరి: సింగరేణిలో కారుణ్య నియామకాల రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కుట్రలు చేస్తున్నాయని టీబీజీకేఎస్ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆరోపించారు. మంగళవారం సెంటినరికాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 28న బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి వినతిపత్రాలు అందిచుట, 29న అన్ని ఏరియాల జీఎంలకు వినతిపత్రాలు, సెప్టెంబర్2న కొత్తగూడెంలో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. దేవ శ్రీనివాస్, భోగం పూర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్–3 సింగరేణి సీబీఎస్ఈ పాఠశాలలోని సమస్యలు పరిష్కారించాలని మంగళవారం సీఐటీయూ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్జీ–2 డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి, పాఠశాల కరస్పాండెంట్ అరవిందరావుకు వినతిపత్రం అందజేశారు.

ఓదెలలో 1,360 మంది నిరక్షరాస్యులు

ఓదెల: మండలంలో 1,360 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు ఎంఈవో ఎర్ర రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం మోడల్‌స్కూలులో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.